

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 07, డిసెంబర్ 2023 పేజీలు: 04

# ఎప్పుడొచ్చామనేది కాదు.. ఎలా చేస్తావనేదే ముఖ్యం..

- ప్రజాసేవ అంటే పబ్లిసిటీ కాదు.. ప్రాక్టికల్ కావాలి..
- పాలకుర్తి అభివృద్ధికి ఐదేళ్ల ఎమ్మెల్యే వేతనం డొనేట్ చేయనున్న యశస్వినిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 7-(ఫోకస్ న్యూస్):

**యశస్విని అంటే** విజయవంతమైన మహిమగల శక్తి.. పేరుకు తగినట్టుగా పాలకుర్తిలో విజయబావుట ఎగురవేశారు యశస్విని రెడ్డి.స్వతంత్ర భావాలు కలిగి, ఓపెన్ మైండ్‌తో అందరిని పలకరిస్తు కలుపుకొని మాట్లాడం ఆమె నైజం. పాలకుర్తి నియోజకర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న యశస్వినిరెడ్డి మేజార్టీ ప్రజల అవసరాలను ఏజెండగా చేసుకొని ప్రచారంలో తనదైన శైలిలో ఎంతో ఉత్సహంతో దూసుకెళ్లి ఆకట్టుకున్నారు. అన్నింటికి మించి ఏ రాజకీయ నాయకుడు చెప్పని మాట, ఇవ్వని హామీ ఇచ్చి అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది యశస్వినిరెడ్డి. అదేమిటంటే...పాలకుర్తి నియోజకవర్గం నుండి తనను గెలిపిస్తే తన ఐదేళ్ల ఎమ్మెల్యే వేతనాన్ని పాలకుర్తి ప్రజాసంక్షేమ కార్యక్రమాలకే డొనేట్ చేస్తానని ప్రకటించారు. ఈ మాట చెప్పడానికి చాలా గట్స్ ఉండాలి. సామాన్యుల కష్ట సుఖాలు తెలిసిన పరిపూర్ణమైన అవగాహన ఉండాలి. 26 ఏళ్ల వయస్సు కల్గి ఉన్న యువతికి అంత పెద్ద మనసు ఉండడం అందరిని ఆశ్చర్యపర్చడంతో పాటు ఆకట్టుకుంది. అందుకే పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రాను ఓడిరచి 47,102 ఓట్ల మెజారిటీతో గెలిపించారు.

మిగతా 2లో..





## అచ్చంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరిక

- అచ్చంపేటలో అధికార కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ నేతలు వచ్చే అవకాశం?
- బీఆర్ఎస్ పార్టీ నేతలు మొన్న హీరోలు.. నేడు జీరోలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 6:

**అచ్చంపేట** నియోజకవర్గంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే కాంగ్రెస్లో చేరడం జరిగింది. అధికార అహంతో ఉన్న నేతలకు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గతంలో ఎన్నడూ లేని విధంగా అచ్చంపేటలో చరిత్ర సృష్టించే విధంగా విజయకేతనం ఎగురవేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను అఖండ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించి గెలిపించడం జరిగింది. గత 70 సంవత్సరాల పరిపాలనలో అచ్చంపేటలో ఏ ఎమ్మెల్యే కు రాణి విధంగా 50వేల 627 ఓట్ల మెజార్టీతో వంశీకృష్ణను గెలిపించి ప్రజలు తీర్పు ఇవ్వడం జరిగింది. అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో బీఅర్‌యస్‌కి

మిగతా 2లో..



# ఎప్పుడు వచ్చావని కాదు.. ఎలా చేస్తావనేది ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి..)



యశస్వినిరెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించారు.. హైదరాబాద్ లో చదువుకున్నారు. యశస్విని వివాహం అనంతరం అమెరికా వెళ్లి అక్కడ వ్యాపార బాధ్యతల్ని చూసుకుంటున్నారు. యశస్విని రెడ్డి అత్త హనుమాండ్ల ర%ఝ%్ష్నీరెడ్డిది పాలకుర్తి నియోజకవర్గం. ర%ఝ%్ష్నీ రెడ్డి కుటుంబం అమెరికాలో స్థిరాస్తి వ్యాపారం ఉంది. ఆమె పాలకుర్తి సహా తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో ధార్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టారు. హనుమాండ్ల ర్షన్సీ రెడ్డి ఎన్నారై కావడంతో సాంకేతిక కారణాలు తలెత్తడం వల్ల వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏమైతనేమి ఈ విధంగాన్కెన ప్రజలకు మరింత సేవచేసే అవకాశం ఉంటుందని యశస్విని రెడ్డి భావించారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు. రాష్ట్ర రాజకీయాలలో అతి చిన్న వయస్సు కల్గిన యశస్విని రెడ్డి.., ఓటమి ఎరుగని నేతగా, ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడిరచిన యశస్విని రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అధిస్థానం దృష్టిపడిరది. అందుకే నేడు జరిగే మంత్రి వర్గంలో యశస్విని రెడ్డికి చోటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆమెకు మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తే యువతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పాలకుర్తి నియోజకర్గం ఎంతో అభివృద్ధి చెందుతాదని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. యశస్వినిరెడ్డి మంత్రిగా నియోజకవర్గంలో అడుగుపెడుతారని ఆశిస్తున్నారు.

### అచ్చంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్

# కాంగ్రెస్‌లో చేరిక..

(మొదటిపేజీ తరువాయి..)

దిమ్మతిరిగేలా ప్రజల తీర్పుచ్చి అధికార పీఠంకు ఎసరు పెట్టి, గద్దె దింపారు. అచ్చంపేట పట్టణంలో పురపాలక వైస్ చైర్మన్ గా ఉన్న శైలజ విష్ణువర్ధన్ రెడ్డిలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గంలో పూర్తిగా గల్లంతయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అచ్చంపేట ప్రజానీకం అంతట ఆ నోట, ఈనోట చర్చించుకుంటూ ఉండడంతోపాటు అక్కడక్కడ ఊహాగానాలు వినిపిస్తున్నాయి....? ఏది ఏమైనా అధికార అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య ఎన్నికల పోటీల్లో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు అండగా నిలిచి నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించి తీరారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ లేకుండా పోయే ప్రమాదం పొంచి ఉండక తప్పదని మేధావివర్గం చర్చించుకుంటున్నారు. అధికార అహంతో బీఆర్ఎస్ నేతలు మొన్న హీరోలు,... నేడు జీరోలుగా అయ్యారు. రానున్న రోజుల్లో అచ్చంపేటలో రాజకీయం ఏ విధంగా ఉండబోతుందోనన్న ప్రశ్న లేవనెత్తుతుంది. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అఖండ విజయం సాధించి ఈ ఎన్నికల్లో గువ్వల బాలరాజు ను చిత్తుచిత్తుగా ఓడించి, గోరపరాజయం వైపు చూసేలా చేయడం వెనుక గులాబీ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు.





# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి-(నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 6**

పదర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోపి సింగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ ఆశయాలను జీవిత చరిత్రను, సమాజానికి చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పి ఈ టి ఆంజనేయులు, ఉపాధ్యాయులు నిరంజన్, జయపాల్, పుల్లయ్య, శ్రీను, శివానంద చారి, నానకమ్మ, బిక్కు రాథోడ్, లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరికి ఆయుధం

- నియోజకవర్గంలో ఘనంగా అంబేద్కర్ 67వ. వర్ధంతి వేడుకలు
- భారత రాజ్యాంగ నిర్మాతను స్మరించుకుంటూ సభలు, సమావేశాలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్, డిసెంబర్ 6:**



భారతదేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును ఉపయోగించుకునేలా ముందుకు తీసుకువచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూరు, ఉప్పునుంతల, వంగూరు, చారగొండ, అచ్చంపేట మండలాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయా గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి మహానుభావుడైన అంబేద్కర్ ను స్మరించుకుంటూ అంబేద్కర్ చేసిన ఫలితాలు, విజయాల గురించి నెంబర్ వేసుకోవడం జరిగింది. భారతదేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎవరికి భయపడకుండా వినియోగించుకొనేలా కల్పించిన అపర భగీరథ ప్రపంచ మేధావిని స్మరించుకున్నారు. ఓటుతోనే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పేలా ఓటు హక్కు అని ఆయుధాన్ని కల్పించిన మహోన్నభావుడిని స్మరించుకున్నారు. ఆయన పెట్టిన బిక్ష వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ లు ఉన్నత పదవులు అభివృద్ధిస్తూ ముందుకు వెళున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు వర్ధంతి సంబరాలు చేసుకున్నారు.

# ఎస్‌జీఎఫ్-2023 కరాటే టోర్నీకి పలువురి ఎంపిక

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి బోగస్ న్యూస్ బామిని రఘుపతి**

సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలో ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) 2023 అండర్ 14%ఁ%17 బాలికలు మరియు బాలుర కరాటే టోర్నమెంట్ మరియు 4/12/2023 నుండి 6/12/2023 వరకు నల్గొండలో జరిగిన ఎంపికలు అండర్ 14 బాలుర విగాన్ మోడల్ హైస్కూల్ సదాశివపేట విజేతలు 1వ స్థానం. రచిత్ ఎంపికయ్యారు. జాతీయులు (ఢిల్లీ), 2వ స్థానం బి.రిషికేశ్, 2వ స్థానం పి.చరణ్ మరియు అండర్/14 బాలికల విజేత ఎ. హరి చందన 2వ స్థానం ( మాస్టర్ ఆఫ్ కె. శంకర్ గౌడ్)



# అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి**

సంగారెడ్డి జిల్లా సదాసిపేట పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం నాడు సదాశిపేట పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గొంగులూరు ప్రభు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది ముఖిమ్ పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ముఖీమ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం ద్వారా దేశంలోని ప్రజలందరూ ఉత్తేజితులయ్యారు. అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు భారతదేశానికి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇలియా షరీఫ్. కొత్త గొల్ల సత్తయ్య యాదవ్. కొత్త గొల్ల సోము, మల్లేశం, ఉస్మాన్, ప్రవీణ్ కుమార్, రమేష్, రాజు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

